తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
07.04.2024
పేజీలు : 08
Follow :

## మహిళా సంఘాల రుణాలు పక్కదారి

### వడ్డీ రేట్ల మోత

**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి):** మహిళా సాధికారత కోసం స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా అనేక రకాల రుణసదుపాయం కల్పిస్తోంది. బ్యాంకు లింకేజీ ద్వారా పొదుపు సంఘానికి మంజూరయ్యే రుణాల నుంచి వడ్డీ లేకుండా సభ్యులు రుణాన్ని తీసుకోవచ్చు. ఆ పొదుపు సంఘం పరిధిలోని మండల, గ్రామ సమాఖ్య పొదుపులో నుంచి, పట్టణ సమాఖ్య నుంచి, శ్రీనిధి బ్యాంకు నుంచి, సెప్ ద్వారా రుణాలను పొందే అవకాశం కల్పించింది. స్వశక్తి మహిళా పొదుపు సంఘాల్లో తీసుకున్న వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి ఆయా అప్పులను చెల్లిస్తూ ఎంతో మంది స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొంత మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధికల్పిస్తున్నారు. వడ్డీలేని రుణాలు ఏమోకానీ కాస్త వడ్డీతో కూడిన రుణాలు సదరు అధికారులు మంజూరు చేయకపోవడంతో మహిళలు నిరాశకు గురవుతున్నారు. రుణాలను పొందేందుకు రూపొందించిన నిబంధనల్లోని కొన్ని లొసుగులు, రుణాలపై సభ్యులకు సంపూర్ణ అవగాహన లేకపోవడం కారణాలతో కొంత మంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు), కొన్ని సంఘాల ఆర్గనైజర్లు నిధులను దారి మళ్లిస్తూ



**స్వశక్తి మహిళా పొదుపు సంఘాల్లో తీసుకున్న వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి ఆయా అప్పులను చెల్లిస్తూ ఎంతో మంది స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొంత మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధికల్పిస్తున్నారు. వడ్డీలేని రుణాలు ఏమోకానీ కాస్త వడ్డీతో కూడిన రుణాలు సదరు అధికారులు మంజూరు చేయకపోవడంతో మహిళలు నిరాశకు గురవుతున్నారు. రుణాలను పొందేందుకు రూపొందించిన నిబంధనల్లోని కొన్ని లొసుగులు, రుణాలపై సభ్యులకు సంపూర్ణ అవగాహన లేకపోవడం కారణాలతో కొంత మంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు), కొన్ని సంఘాల ఆర్గనైజర్లు నిధులను దారి మళ్లిస్తూ స్వప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

స్వప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు రుణాలు కావాలంటే నానా కష్టాలు ఎదురవుతున్నాయి. సమయానికి సంఘాలలో డబ్బులు లభించకపోవడంతో బయట వడ్డీలకు తీసుకొని మరింత అప్పుల పాలవుతున్నారు. క్షేత్రస్థాయిలో మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారా, అప్పులు తిరిగి చెల్లిస్తున్నారా, నిబంధనల మేరకు సంఘాలను నిర్వహిస్తున్నారా వాటిని పరిశీలించేందుకు కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవో), వారిపై టీఎంసీ, ఏడీఎంసీ, డీఎంసీ,

మిగతా 2లో..

## నేత కార్మికుని బలవన్మరణం

- ఆర్థిక సమస్యలు తాళలేక ఆత్మహత్య
- సిరిసిల్ల రాజీవ్ నగర్‌లో విషాదం
- మృతుడి కుటుంబానికి కేటీఆర్ పరామర్శ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి)** సిరిసిల్ల ముష్టిపల్లి రాజీవ్ నగర్‌లో విషాదం అలుముకుంది. ఆర్థిక సమస్యలు తాళలేక ఓ నేత కార్మికుడు ఇంట్లో ఉరివేసుకొని బలవన్ మరణానికి పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ ముష్టిపల్లికి చెందిన సిరిపురం లక్ష్మీనారాయణ సిరిసిల్ల మరమగల పరిశ్రమలో మరమ గ్గాలను నడు



పుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల పరిశ్రమలు నెలకొన్న పరిస్థితుల మూలంగా ఉపాధి కరువైన లక్ష్మీనా రాయణ ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని పలవ ర్మానానికి పాల్ప డ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసు పత్రికి తరలించారు కాగా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య పాల్పడిన మృతుని కుటుంబాన్ని కేటీఆర్ పరా మర్శించారు. పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన మృతుని కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## యధేచ్ఛగా అక్రమణలు

### కొరఢా జులిపించిన మున్సిపల్ శాఖ
### అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ లో గల సర్వేనెంబర్ 887 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్న ఫిర్యాదుతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమంగా వేసిన షెడ్ ను తొలగించారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించు ఉన్న, నిర్మాణం చేసిన ఉపేక్షించేది లేదని వీరిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పట్ట భూములలో ఆన్ లైన్ లో టీఎస్ బిపాస్ లో కావలిసిన డాక్యుమెంట్స్ సమర్పించి అనుమతికి అప్లై చేసి వారం రోజుల వ్యవధిలోనే పర్మిషన్ పొందగలరన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే

మిగతా 2లో..

## ఘనంగా రాములోరి కళ్యాణం

### అన్ని ఏర్పాట్లు చేయాలి:వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్

**వేములవాడ (జనంసాక్షి):**రాజన్న ఆలయంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవంలో సందర్భంగా అశేష భక్త జనానికి చేయవలసిన ఏర్పాట్ల పై ఆలయ ఇఒ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ అధ్యక్షతన చైర్మన్ గెస్ట్ హౌస్ లో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల చే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ వారిచే రథోత్సవం ఇతర ప్రముఖ ప్రదేశాలలో కల్యాణ వేదిక వద్ద శాంతి భద్రతల నిర్వహణకు ఏర్పాట్లు చేయలని అన్నారు. వైద్య , ఆరోగ్య శాఖ వారిచేవైద్య శిబిరాల నిర్వహణ అంబులెన్స్ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని అన్నారు. వేములవాడ మునిసిపాలిటీ వారిచే పట్టణంలో పారిశుధ్య నిర్వహణ , తాగునీటి సరఫరా. టి.ఎస్.ఆర్.టి.సి. ప్రత్యేక బస్సులు నడుపుటకు, సెస్ వారిచే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేయాలని కోరారు, అగ్నిమాపక విభాగం దాని సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్లను ఉంచడం. ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ వారిచేపట్టణంలోని బద్ది పోచమ్మ దేవాలయం వద్ద చుట్టుపక్కల గ్రామంలో మత్తు మందు అమ్మకాలపై నిషేధం విధించలని అన్నారు, యత్రికుల బస ఏర్పాటు (చౌల్ట్రీలు , పెండల్స్) మొత్తం దేవస్థానం ప్రాంతంలో పారిశుద్ధ్యం,

మిగతా 2లో..



## పకడ్బందీగా పోలింగ్ విధులు



### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 1050 మంది పోలింగ్ అధికారులకు ఏప్రిల్ 2, ఏప్రిల్ 4, ఏప్రిల్ 6 తేదీలలో మూడు రోజుల పాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లచే అవసరమైన శిక్షణ అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో మనం వంద సార్లు ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ అప్రమత్తంగానే ఉండాలని, ప్రతి ఎన్నికకు ఎన్నికల కమీషన్ కొత్త, కొత్త మార్గదర్శకా లను జారీ చేస్తుందని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై మనకు పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల కమీషన్ నిబంధనలపై వివిధ రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లకు సంపూర్ణ అవగాహన ఉంటుందని, మనకు నిబంధనలపై అవగాహన లేకపోతే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు

మిగతా 2లో..



## రైతుల పట్ల బిఆర్ఎస్‌ది కపట ప్రేమ

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి)** రైతుల పట్ల భారతీయ రాష్ట్ర సమితి కపట ప్రేమ చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన కేసిఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు. కాళేశ్వరం మేడిగడ్డ వద్ద పిల్లర్లు కూలిపోయిన ఎందుకు మన మత్తు చేయలేదని అన్నారు. రైతుల గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయామని బాధతో మాట్లాడుతున్నారని అన్నారు. . కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం నాయకులు కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి గతంలో

మిగతా 2లో..



## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**వేములవాడ ఏప్రిల్ 6 (జనంసాక్షి)**

బీజేపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ బిజెపి కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలతో వాజిపాయ్ ,అద్వానీ చూపించిన మార్గంలో ప్రపంచం మెచ్చిన నాయకుడు మోదీ , జెపి నడ్డా, అమిత్ షా నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దేశాన్ని. అవినీతి రహిత,రక్షణాత్మక మైన , అభివృద్ధే లక్ష్యంగా ప్రపంచ దేశాల్లో భారత్ ను విశ్వాగురువు గా తీర్చిదిద్ద డా నికి నిరంతర కృషికి ప్రజల మద్దతు కార్యకర్తల కృషి ఎల్లవేళలా ఉండాలని అన్నారు, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తు పై ఓటేసి భారీ మెజారిటీ తో బండి సంజయ్ ని గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని పలపరచలని అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ , బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, పిన్నింటి హనుమండ్లు, చందనం సత్యనారాయణ,మనోజ్, రాహూల్,నర్సయ్య బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**సైదాపూర్‌లో..**



బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సైదాపూర్ మం డలం వెన్నంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు సందుపట్ల రవీందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. భరతమాత చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉండే పార్టీ అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారానే భారతదేశం అభివృద్ధి జరుగుతుందని అన్నారుఅబ్బిడి వీరారెడ్డి , దండ తిరుపతి రెడ్డి, ఎడ్ల తిరుపతి, కొంపెల్లి ఆరవింద్ రెడ్డి, తలారి యాదగిరి, ఇరుమల్ల శాంతి స్వరూప్, బుసమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో..**

పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ ,మోతే స్వామి, ఇటికాల సరూప, తూడి రవిచంద్ర రెడ్డి ,కొలకని రాజు మేక సుధాకర్ రెడ్డి ఠాగూర్ రాకేష్ బల్సుకురి రాజేష్ మోడేం రాజు గండికోట సమ్మయ్య కొండ్లె నాగేష్ బచ్చు శివకుమార్ బూరుగుపల్లి రామ్ రాచపల్లి ప్రశాంత్ గర్రపల్లి నిరుప రాణి శనిగరపు రవి ఇల్లందుల శ్రీనివాస్ గుర్రం పరశురాం ముకుందం సుధాకర్ కొండపర్తి ప్రవీణ్ అప్పల రవీందర్ యాంసాని సమ్మయ్య పత్తి జనార్దన్ రెడ్డి జడల శ్రీనివాస్ శ్రీవర్తి అఖిల్ మంతిని అశోక్ కనమల లక్ష్మి భాగ్య కేశ సరూప చుక్కల గంగా భవాని కొండ్ర సులోచన మైస లక్ష్మి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# భూ తగాదాల్లో తలదూర్చిన 'విడిసి'

**రెండు నెలల పాటు సాంఘిక బహిష్కరణ విధించిన కమిటీ**



ఆర్మూర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):భూ తగాదాలో గ్రామ అభివృద్ధి కమిటీ తలదుర్చి రెండు నెలలుగా సాంఘిక బహిష్కరణ విధించి పైశాచిక ఆనందం పొందుతున్న ఘటన ఆర్మూర్ ప్రాంతంలోని పిప్రి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుని కథనం ప్రకారం.. ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో వ్యవసాయ భూమి విషయంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయన్న, భూమన్నల మధ్య తగాదా ఏర్పడింది. ఈ విషయమై బాజన్న గ్రామాభివృద్ధి కమిటీకి ఫిర్యాదు చేశాడు. భూమి విషయంలో సాయన్నకు పంచాయతీ నిర్వహించి పిలిపించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయన్నకు రూ. 2 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు.తాను జరిమానా చెల్లించిన కుల సంఘం వారి మద్దతుతో తన కుటుంబాన్ని రెండు నెలల క్రితం గ్రామ బహిష్కరణ చేసినట్లు చెప్పారు. బహిష్కరణ చేయడంతో తనకు గ్రామంలో కిరాణా సామాను, హోటళ్లలో టీ, తాగునీరు సైతం ఇవ్వడం లేదని వాపోయాడు. తన తప్పు లేకున్నా బహిష్కరణ విధిం చడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తన కుటుంబాన్ని బహిష్కరణ చేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**స్టేషన్ కు తరలివచ్చిన విడిసి సభ్యులు.**

పిప్రి మాజీ ఎంపిటిసి సభ్యుడు సాయన్న కుటుంబానికి బహిష్కరణ చేశారనే ఫిర్యాదు మేరకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు.స్టేషన్ లోని పోలీస్ అధికారులతో వీడీసీ సభ్యులు మాట్లాడారు.



## రామగుండం ఏరియా-1లో క్వార్టర్ కౌన్సెలింగ్..

**గోదావరిఖని(జనంసాక్షి) :** రామగుండం ఏరియా-1లోని శివాజీనగర్, హనుమాన్‌నగర్,గాంధీనగర్‌లలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో క్వార్టర్స్ అలాట్‌మెంట్ కొరకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ క్వార్టర్ కౌన్సెలింగ్ రోడ్డు వెడల్పు కిందపోతున్న పలు క్వార్టర్‌లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సెలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్‌లను కేటాయించారు.క్వార్టర్ కౌన్సిలింగ్‌లో సెక్టార్-1 క్వార్టర్స్ నివాసులకు క్వార్టర్‌లను కేటాయించారు. క్వార్టర్ కౌన్సెలింగ్‌ను పూర్తిపారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు.కౌన్సెలింగ్‌లో కొందరు ఉద్యోగులు తమకు క్వార్టర్ వద్దని, ఖాళీ చేయాలని ఆదేశించినపుడు క్వార్టర్ ఖాళీ చేయటానికి సుముఖంగా ఉన్నామని తెలిపారు.హౌజ్అ లాట్‌మెంట్ కమిటి యస్. ఒ.టు జియం రాంమోహన్,పర్సనల్ ఏజియం సి. హెచ్.లక్ష్మినారాయణ,ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్టేట్ మేనేజర్ బాల సుబ్రహ్మణ్యం, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, సీనియర్ పీఓ హనుమంతరావు, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వంసం అవుతున్న రోడ్డు

**- లారీలు అడ్డుకున్న గ్రామస్థులు**

పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం రాఘవ పూర్ రైల్వే స్టేషన్ కు గోదావరి ఖని మైనింగ్ నుండి బొగ్గు ను లారీ ల తరలిస్తుండటం తో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని వెంటనే రవాణా ను నిలిపివేయాలని అందుగులపల్లి గ్రామస్తులు లారీ లను అడ్డుకున్నారు.ఈ సందర్బంగా ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ నిత్యం ఇదే దారి గుండా రైతులు పంట పొలాలకు వెళ్తారని, పలుమార్లు ప్రమాదాలు జరిగి గాయాలు అయినట్లు తెలిపారు. కారే శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసారు. ఆందోళన లో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.





## విద్యార్థులు లక్ష సాధనకై కృషి చేయాలి

వేములవాడ ఏప్రిల్ 6 (జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావు,ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి పాల్గొన్నారు

ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామల తో పాటుగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఇంపాక్ట్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## కరువు తెచ్చింది కాంగ్రెస్

**వేములవాడ ఏప్రిల్ 6 (జనంసాక్షి)**

కరువు తెచ్చింది కాంగ్రెస్ అని అమలు కానీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్తామని రైతులకు అండగా ఉంటమని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ ప్రాంత రైతన్న పండించిన అన్ని పంటలకు క్వింటాల్ కు 500 బోనస్ చెల్లించాలనీ డిమాండ్ చేస్తూ పార్టీ వేములవాడ నియెజకవర్గ ఇంఛార్జ్ శ్రీ చెల్మెడ లక్ష్మి నరసింహరావు నాయకత్వంలో శనివారం పార్టి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు. జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, జడ్పిటిసిలు మ్యాకల రవి, నాగం భూమయ్య, సెస్ డైరెక్టర్ లు రేగులపాటి హరిచరణ్ రావు, ఆకుల దేవరాజం, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, కమలాకర్, సత్తిరెడ్డి, కందుల క్రాంతి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, గోలీ మహేశ్, పిఎసిసి అధ్యక్షులు బండ నరసయ్య యాదవ్, జలగం కిషన్ రావు, రామ్మోహన్ రావు, నాయకులు పొలాస నరేందర్, తీగల రవీందర్ గౌడ్, ప్రభాకర్ రావు, నేరెళ్ల జ్యోతి, రామ తీర్థపు రాజు, కుమ్మరి శ్రీనివాస్, గడ్డం హనుమాన్లు, ఏశ తిరుపతి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాజు, చిలక పెంటయ్య, బైరగోని రమేశ్ , ఈర్లపల్లి రాజు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, పిట్టల వెంకటేస్,పసుల అంజి తదితరులు ఉన్నారు.



## మహిళా సంఘాల రుణాలు పక్కదారి

వారందరిపై ప్రాజెక్టు డైరెక్టర్ ఉన్నారు. వారందరికీ మహిళా సమాఖ్యలతోపాటు అదనపు సంక్షేమ పథకాల బాధ్యతలను కూడా అప్పగిస్తున్నారు. దీంతో సరైన పర్యవేక్షణ ఉండడం లేదు. పొదుపు సంఘాల్లో జరుగుతున్న గందరగోళంతో చాలా మంది మహిళలు ఇబ్బందులు పడటమే కాకుండా కొంత మంది సంఘాల నుంచి వెళ్లిపోతున్నారు. మరికొన్ని సంఘాలను రద్దు చేసుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా తిరిగి ఇలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలని, రుణాల మంజూరు, వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి సభ్యులపై భారం పడకుండా చూడాలని కోరుతున్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం

ధర్మ గుండంలో యాత్రికులకు సరఫరా చేసే క్యూ-లైన్ల భద్రతా చర్యలు, రథోత్సవం, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ కోసం కల్యాణోత్సవం. అదనపు కార్మికుల నియామకం చేయాలని తెలిపారు, ,మెయింటెనెన్స్ క్యూ లైన్ కోసం సత్యసాయి వాలంటీర్లను నియమించడం, క్యూ లైన్ వెంబడి, కల్యాణోత్సవం ప్రాంగణాల్లో ఇతర అవసరమైన ప్రదేశాలలో యాత్రికులకు తాగునీటి సరఫరా చేయుటకు సూచించారు. ఈసమావేశంలో రాజన్న ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ , డీఎస్పీ నాగేంద్ర చారి ఆలయ అధికారులు, మునిసిపల్,మెడికల్, అధికారులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా అక్రమణలు

వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఏఈ వరుణ్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## రైతుల పట్ల బిఆర్ఎస్‌ది కపట ప్రేమ

కేటీఆర్ ఆలంబించిన విధానాలే కారణమని అన్నారు. 2 70 కోట్ల బతుకమ్మ చీరల బకాయిలు గత ప్రభుత్వమే చేసిందని విడుదలవారీగా త్వరలోనే బగ్గాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో కార్మికులకు 375 రోజులు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణ గౌడ్, తిరుమల స్వరూప, కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ విధులు

వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని కలెక్టర్ తెలిపారు.లిమాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవు తాయని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ముందు రోజే కల్పించి,లైన్ ల వద్ద కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, మహిళలకు పురుషులకు ప్రత్యేకంగా లైన్లు ఉండాలని, దివ్యాంగులు సీనియర్ సిటిజన్లు త్వరగా వారి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు కల్పించాలని, శిక్షణకు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి ఫారం 12 వివరాలను సేకరించి వాటిని పకడ్బందీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్డీఓ బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎం.ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు నిరసన దీక్షలో ముత్తారం బిఆర్ఎస్ శ్రేణులు




**ముత్తారం (జనంసాక్షి )**రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న తరుణంలో ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిరసన వ్యక్తం చేస్తూ మంథని అంబేద్కర్ చౌరస్తాలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో చేపడుతున్న రైతు నిరసన దీక్షకు ముత్తారం బిఆర్ఎస్ నాయకులు తరలి వెల్లారు రైతు నిరసన దీక్షలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు సమస్యలపై పట్టించుకోవడంలేదని అన్నారు.రైతులు పండించిన పంటకు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు ఎన్నికలలో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అదే కాకుండా సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతుల కష్టాలను పట్టించుకోకపోవడమే కాకా రైతుల రుణమాఫీ ఇప్పుడు వరకు మాట్లాడిన పరిస్థితి కనబడడం లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు ,మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి మండలం సర్పంచ్ ఫోరం మాజీ కన్వీనర్ నూనె కుమార్ ముత్తారం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లక్కారంలో ఓటు హక్కును సదుస్సు




**ముత్తారం (జనంసాక్షి )**పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారి వరలక్ష్మి సూచిం చారు. శనివారం రోజున ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమో దు చేసుకోవాలని, ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో తమ ఓటు తప్పకుండా వేయాలని సూచించారు. ఎ లాంటి ప్రలోభాలనకు లోనవ్వకుండా ఓటు హక్కు వినియోగించుకొని, మంచి నాయకులను ఎన్ను కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఏ ఎన్ ఎం శోభరాణి, ఆశా వర్కర్ కల్పన తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పండుగలో పాల్గొన్న ఎంపీ బండి సంజయ్



**ముస్తాబాద్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ డప్పు చప్పులతో బైండ్ల వాళ్ళ ఆటపాటలతో స్వాగతం పలుకుతూ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కట్టం కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బండి సంజయ్ మాట్లాడుతూ. తెలంగాణలో ఆరాధ దైవమైన పెద్దమ్మతల్లి ప్రతి పల్లెలో గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజులు ముదిరాజుల కుల దేవతలను ఆరాధ దేవత అయిన పెద్దమ్మతల్లి ప్రజలందరిని చల్లగా చూడాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ ముదిరాజ్ కుల బాంధవులు. బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లా సంతోష్ రెడ్డి మింగని మహేందర్. కరెడ్ల మల్లారెడ్డి. వరి వెంకటేష్. మీసా సంజీవు .మీసా శంకర్. పోతుగల్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల పెద్ద దడ్గి గ్రామంలో శనివారం నాడు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా వారికి ఈసీజీ, 2%d% ఇకో, 50 రకాల రక్త పరీక్షలు, షుగర్, బిపి లాంటి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇలాంటి వైద్య ఆరోగ్య కార్యక్రమాలు ప్రతి గ్రామ, మండల వారిగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని జనం అభిప్రాయపడ్డారు. ప్రైవేటు ఆసుపత్రిలలో జేబులకు చిల్లు పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా వయసు పరిమితి 60 సంవత్సరాలు గాకుండా 40 సంవత్సరాల వారికి కూడా ఉచిత వైద్య ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బిచ్కుంద చైర్మన్ కోలావార్ కుమార్, వైద్యులు డాక్టర్ విక్రమ్ కుమార్, డాక్టర్ శశి, డాక్టర్ ఉమాకాంత్,సభ్యులతదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేత మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి



**ముస్తాబాద్ ఏప్రిల్ 6( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడు తూ.ప్రతిపక్ష నేత కెసిఆర్ మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి పంటలు నష్టపోగా చూడటానికి వచ్చి అతను మాట్లాడే మాటలను చూస్తే ప్రజలు ఒక్కసారి ఆలోచిం చాలి ఖమ్మంలో రైతులకు బేడీలు వేశారు. వరంగల్ లో రైతుల మీద లాటి ఛార్జ్ వడగళ్ల వాన వల్ల రైతులు పంట నష్టపోతే వారికి నష్ట పరిహారంఇవ్వ లేదుఇప్పుడురైతుల.మీదాకపటప్రేమతోమాట్లాడుతున్నాడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు 1600 కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ ఇస్తే ఇప్పుడు తెలంగాణ ను అప్పుల పాలు చేసినారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం గురించి ప్రజలకు తెలియాలి అని మిమ్మల్ని రమ్మంటే మొకం చాటేశారు మీకోసం హెలికాప్టర్ పెట్టిన రాలేదు మీకు మొకం లేదు కానీ ఇప్పుడు రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నావ్ మి అయ్య కొడుకులకు బావా బవమర్దులకు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు మీరు ఇష్టానుసారంగా మీరు మాట్లాడితే ఇక నుండి ఊరుకోదు కాంగ్రెస్ పార్టీ మాకు సభ్యత వుంది అడ్డు వస్తుంది కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని సిగ్గులేని మాటలు నీవు ని కొడుకు నీ అల్లుడు మాట్లాడుతున్నారు.ఎన్నికలు రాక ముందే మా కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందె కాళేశ్వరం లో నీటిని కిందికి వదిలారు లేకుంటే డ్యాం పోతుంది అని అలా చేశారు మీరు గతంలో ఇచ్చిన ఎకరానికి పది వేలు ఇస్తా అని ఇచ్చినవా ఇప్పుడేమో రైతులకోసంమాట్లా్డుతున్నావు.రైతులకు ఉచిత కరెంటు ఇచ్చాం అది కాంగ్రెస్ వల్లనే అయ్యింది ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు అన్ని నేరవెస్తుంటే నికు ఒక్క సీట్ రావటం లేదు అని తెలిసి ఇప్పుడు అసభ్యతగ మాట్లాడుతున్నావ్ మేము మాట్లాడవచ్చు అరేయ్ మీరు వున్నప్పుడు ఏమి చేసినారు అని అడగవచ్చు కానీ సభ్యత కాదుఈ కార్యక్రమంల . ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి. పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు .ఎస్సీ బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు. శీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్. నరేష్ తాళ్ళ విజయ్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్ .మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య .పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు .అనమేని రాజు. కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు .గంత రాజు సీనియర్ నాయకులు. వెలుముల రాంరెడ్డి .ఉచిడి బాల్రెడ్డి మాదాస్ అనిల్ మాదాస్ అనిల్. దికొండ దశరథం. మిడిదొడ్డి భాను .కర్ణాకర్ దేవిరెడ్డి .నవీన్ గౌడ్. వంశి గౌడ్. సత్యం రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు




**శంకరపట్నం, ఏప్రిల్ 06 (జనం సాక్షి):**నాటి నాటి రసాయన ఎరువులు మానవాళికి ఎంతో ఆరోగ్యాన్ని అందజేశాయని నేటి రసాయన ఎరువులతో దిన దినం ప్రజా ఆరోగ్యం క్షీణించడం జరుగుతు ందని హుజురాబాద్ న్యాయస్థానం జడ్జి పద్మ సాయి శ్రీ అన్నారు. శనివారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ న్యాయస్థానం జడ్జి పద్మ సాయి శ్రీ మాట్లాడారు. నాడు రైతులు సేంద్రియ ఎరువులను వినియోగించి పంటలు సాగు చేస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని మానవాళి పొందిందని, నాటి మానవులు దీర్ఘాయుష్షుతో 100 సంవత్సరాలు జీవించేవారని, నేడు రైతులు రసాయన ఎరువులను అధిక శాతం పంట సాగులో వాడి పంటలు సాగు చేసి అందిస్తుంటే, మనిషి జీవిత కేవలం 60 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపే మనిషి క్షీణించిపోయి వింత రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రసాయన ఎరువులను నిషేధించి సేంద్రియ ఎరువుల వాడకంలో ముందుకు సాగి మానవ జీవితానికి దీర్ఘాయుష్ తీసుకురావాలని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యువత ఎలాంటి చెడు అలవాట్లకు లొంగకుండా ఉన్నత చదివే లక్ష్యంగా ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రుల కలలను సాకారం చేసి పుట్టిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, ఆయుర్వేద వైద్య అధికారిని సంధ్య, చందు, న్యాయవాది మోరె శ్రీనివాస్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుమ్మ వెంకటపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**ముత్తారం (జనంసాక్షి )** రాబోయే పార్లమెంటు ఎన్ని కల నేపథ్యంలో ఏ ఐ సి సి నాయకుల ఆదేశాల మేర కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులుగా బలప రిచిన వారిని భారీ మెజారిటీతో గెలిపించాలనే ఉద్దేశ ంతో శనివారం రోజున రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి, ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తుక్కుగూడ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకు మార్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ,పారుపల్లి మాజీ సర్పంచ్లు, చొప్పరి సంపత్, రాపెల్లి రామన్న ,నాయకులు దాసరి చంద్రమౌళి, గడ్డం శశి కుమార్, అకోజు అశోక్ చారి,ఎర్రం సంతోష్,బాలసాని రాజ్ కుమార్,బోడ రత్నాకర్,గాధం శ్రీనివాస్, లక్కం ప్రభాకర్,అనుము సమ్మయ్య,తోపాటు తదితరులు పాల్గొన్నారు

# మెంగని చంద్ర శేఖర్ కు సేవా రత్న అవార్డు



సుల్తానాబాద్,ఏప్రిల్ 06, (జనం సాక్షి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మెంగని చంద్ర శేఖర్ కు సేవరత్న అవార్డ్ నిన్న జరిగిన బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ దేవా కళా బృందం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్తాయి శ్రీ క్రోధి నామ సంత్సర ఉగాది పురస్కారాలు 2024బికార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారినీ పలువురు కళాకారులను గుర్తించి ఒకచోట చేర్చి వారు చేసిన పలు కార్యక్రమాలను అందరికీ తెలియ చేస్తూ వారంతా ఇంకా ముందుకు వెళ్ళుటకు ప్రోత్సహించుటకు గాను పులిపాక దేవేందర్ పలువురికి అవార్డులు అందించారు.ఇట్టి కార్యక్రమం లో భాగంగానే చంద్ర శేఖర్ చేసిన కార్యక్రమాలు గుర్తించి సేవారత్న అవార్డ్ ఇవ్వడం జరిగింది.అన్నా ఆకలి అన్నవారికి నేనున్న అనే నినాదం తో పలువురి నిరుపేదలకు బియ్యం నిత్యావసర సరుకులు అలాగే ఎవరైనా నిరుపేదలు చనిపోతే వారు దహన సంస్కారాలు నిర్వహించుకొని ఇంటికి వచ్చేసరికి వారి ఇంటికి ఇరువై అయిదు బోజనాలు వారి ఇంటికి చేరుతాయి ఎవరు పంపినారో కూడా తెలియదు 36 మంది కుటుంబాలకు పంపినారు . అడుగంటుతున్న కలలను వెలికి తీయాల నే ఉద్దేశ్యం తో అయిదు వందల మంది మహిళలలకు ఉచితంగా కోలలు చీరలు ఇచ్చి నలుగురు మాస్టా ర్లకు జీతాలు ఇచ్చి ఉచిత కోలాట శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. అనాథలైన ఒక పెళ్లి జంటకు పూస్తే మట్టెలు చేయించి పెళ్లి చేశారు ఇలాంటివి చాలా కార్యక్రమాలు చేసిన చెంద్ర శేఖర్ ను వివరణ కోరగా నేను ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వాడిని నాకు కష్టం విలువ తెలుసు ఆకలి విలువ తెలుసు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలన్నది నా ఉద్దేశ్యం నా కష్టార్జితంలో కొంత ఖర్చు పెడుతూ పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ఎల్లవేళలా మనకు అందరి బంధువు అను గ్రూపు కలదు అందరి బంధువు అనే సంస్థ ద్వారా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము కోట్లు ఉన్నవారు ఒక్క రూపాయి ఖర్చు పెట్టడానికి వందసార్లు ఆలోచిస్తారు దానం చేయడానికి కూడా ధైర్యం కావాలి నేను మాత్రం మధ్యతరగతి వాడినే కానీ దానం చేసే ధైర్యం నాకు ఉంది అని ఆకలి అన్న వారిని ఆదుకోవడానికి ఎప్పుడూ ముందు ఉంటానని చంద్రశేఖర్ తెలియచేశారు అలాగే ఈ ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో నన్ను గుర్తించి నాకు అవార్డ్ ఇచ్చిన దేవా బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ అనాలోచిత చర్యల తోటే రైతుల ఆత్మహత్య

## రైతుదీక్షా కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే సుంకెరవిశంకర్




చొప్పదండి, ఏప్రిల్ 06 (జనం సాక్షి ): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనాలోచిత చర్యల తోటే రాష్ట్రంలో ఇప్పటివరకు 209 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్షా కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్ కోతలు, ధాన్యానికి రూ.500 బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేంతవరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్రెడ్డి, సింగిల్విండో చైర్మన్ దూలం బాలగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్లు ఆరెల్లి చంద్రశేఖరౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ సర్పంచు వెల్మ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డా. అమిత్, బందారపు అజయ్కుమార్ గౌడ్, మాచర్ల వినయ్, గాండ్ల లక్ష్మన్,జహీర్, వెల్మజగన్రెడ్డి, నరేష్ రావన్, మావూరం మహేష్, సీపెల్లి గంగయ్య, కళ్లెం సదాశివరెడ్డి, నెరుమట్ల మల్లేశం, శోభన్బాబు,ముద్దం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి కాంటాను తొలగించాలి

## ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు



మంథని, (జనంసాక్షి) : నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి కాంటాను తొలగించాలని మంథని ఆర్ అండ్ బి అధికారులకు శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఆర్ అండ్ బి రహదారిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి కాంటాను ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంతంలో ఇసుక లారీలను పార్కింగ్ చేస్తున్నారు. వే బ్రిడ్జి కాంట పక్కనుండి దాదాపు 350 ఇసుక లారీల రవాణా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి కాంటాలు ఇసుక క్వారీ ఉన్న చోటనే లోడింగ్ చేసే ప్రాంతంలో ఉండాలి. విచ్చలవిడిగా రహదారిని ఆనుకొని వే బ్రిడ్జి కాంటాను ఏర్పాటుచేశారని అన్నారు. ఈ వే బ్రిడ్జి కాంటా వలన మరియు రహదారిపై అస్తవ్యస్తంగా ఇసుక లారీలను పార్కింగ్ చేయడం వల్ల వాహనాదారులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో కాంటాను తొలగించాలని ఈ సందర్భంగా అయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట అన్నదానం చేసి చూడండి

## యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్




సుల్తానాబాద్,ఏప్రిల్ 06 (జనం సాక్షి) : పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం సులానాబాద్ పట్టణంలో అనాధలు భిక్షాటన చేసే వారికి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లె గ్రామానికి చెందిన కొండి నిశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు కొండి రమ్య-శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఎదుటి వ్యక్తి కష్టాల్లో ఉన్న వారికిని ఆదుకోవాలని అన్నారు అందులో అన్నదానం యొక్క గొప్పతనం ఏమిటి అంటే ఎవరినైనా పిలిచి వజ్ర వైడూర్యాలు లేదా డబ్బులు ఇచ్చినా కూడా తనకు మన తృప్తి ఉండదని అదే మన ఇంట్లో కూర్చోబెట్టి కడుపునిండా భోజనం పెడితే కడుపు నిండాక ఇక నాకు చాలు అని లేచి చెప్పే ఏకైక పదం ఉందంటే అది అన్నదానమేనని అందుకే మా యువ సంకల్ప ఫౌండేషన్ గత 5. సంవత్సరాలుగా నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనికి సహకరిస్తూ వస్తున్న దాతలు అందరికీ పేరుపేరున తుమ్మ రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,సభ్యులు దేశెట్టి రమేష్ ,ఆరేపల్లి మనీ,సంపత్,సెంటర్ సిబ్బంది సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చిలుమోజు సందీప్ కుమార్ కు వైద్య కీర్తి అవార్డు పురస్కారము



సుల్తానాబాద్, ఏప్రిల్ 06(జనం సాక్షి) : శ్రీ దేవా కళాబృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ క్రోధి నామ సంవత్సరం..2024 ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకొని వైద్య సేవారంగంలో విశిష్ట సేవలు అందించి నందు కుగాను సుల్తానాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ చిలుమోజు, సందీప్ కుమార్ కుఉగాది పురస్కా రాలతో పాటు వైద్య సేవా రత్న అవార్డు అమర్చంద్ కళ్యాణమండపంలో వైద్యో నారాయణ హరి అన్నట్లుగా నిరంతరం వైద్యాన్ని అందిస్తూ సకాలంలో వైద్యం చేస్తూ ఆపద్బాంధవుడై అనుక్షణం కృషి చేస్తున్నందుకు గాను మునుముందు వైద్యరంగంలో జాతి గర్వించదగ్గ ఉత్తమోత్తమ వ్యక్తులుగా వెలుగొందాలని నిదర్శనంగా నిరంతరం సేవలందిస్తున్నందుకు గాను శ్రీ దేవా కళాబృందం సంస్థ చైర్మన్ చిత్ర రాజు కంపాటి అనిల్ చైర్మన్ బిట్-బిట్ డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు తుమ్మల విజయ్, గ్రౌండ్ మాస్టర్ పులిపాక దేవేందర్ డాన్స్ మాస్టర్ వీర్ల ప్రశాంత్ మానవికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి శుక్రవారం అమర్చంద్ కళ్యాణమం డపంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2024 కార్యక్రమంలో డాక్టర్ వైద్య సేవారత్న అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించినారు. సంస్థ బాధ్యులకు డాక్టర్ సందీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక క్వారీలను వెంటనే రద్దు రద్దు చేయాలంటూ ఆందోళన



సుల్తానాబాద్ 06,(జనం సాక్షి) : ప్రభుత్వం వెంటనే ఇసుక క్వారీలను రద్దు చేయాలంటూ మండలంలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన ప్రజలు వంట వార్పు చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతాలలో గతంలో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి ఇసుక క్వారీలను మూసివేయాలన్నారు. తద్వారా ప్రజలకు త్రాగునీరు సాగునీరు కొరత తీర్చేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇసుక రిచ్ క్వారీల యజమానులు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ మానేరు సహజ సంపద ఇసుకను దోచుకుంటున్నారని తద్వారా భూగర్భ జలాలు ఎండిపోయి రైతాంగానికి సాగునీరు లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని ప్రజలకు వేసేవి కాలంలో త్రాగునీరు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గతంలో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టపెల్లి గ్రామ మానేరు పరివాహక పరిరక్షణ కమిటీ సభ్యులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్డిఓ హనుమా నాయక్



**మంథని, (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకొని మద్దతు ధర పొం దాలని మంథని ఆర్డిఓ హనుమ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో డిఆర్డిఏ ఐకెపి, సింగిల్ విండో ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని ఆర్. డి.ఓ హనుమాన్ నాయక్ ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు. మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ముల్కలపల్లి, కమాన్ పూర్, పేరపల్లిలో , సింగిల్ విండో ఆధ్వర్యంలో జూలపల్లి, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ .. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అరిపొద్దీన్ , ఆర్.ఐ సముదాన్, ఎపిఎం శైలజశాంతి , పి. ఏ.సి.ఎస్ సెక్రటరీ తిమ్మరాజు సంతోష్ కుమార్, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, ఎల్లమ్మ లతో పాటు రైతులు, హమాలీలు, ఆయా వివో సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు

### బిజెపి పార్టీ పథకా ఆవిష్కరించిన

### బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి



**వీణవంక ఏప్రిల్ 6 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలోబిజెపి పార్టీ కార్యాలయంలోభారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా పథకావిష్కరణ చేయడం జరిగింది అనంతరం టిఫిన్ బయటెక్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దాని ఆవశ్యకత మరియు రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో400 సీట్లు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరడమైనది ఇట్టి కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి నరసింహ రాజు.మండల ఉపాధ్యక్షులు రవీందర్.మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్.సీనియర్ నాయకులు సమ్మయ్య.శంకర్.అజయ్.లక్ష్మీ నరసింహ.నవీన్.గోపీనాథ్. శ్రీనాథ్.విజయ్.దేవేందర్ రెడ్డి .శివ రెడ్డి.శ్రీనాథ్.సంపత్.తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



**మంథని, (జనంసాక్షి ) :** రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్ర ధాన కార్యదర్శి గోటుకారి కిషన్ జి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్యరంలో ఆయన అండదండలతో, స్థానిక ప్రజాప్రతినిధుల, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సహాయ సహకారాలతో వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. గతంలో దివంగత నేత పితృ సమానులు ఉమ్మడి రాష్ట్ర శాసన సభాపతి శ్రీపాదరావు ఆధ్యర్యంలో కాకా వెంకటస్వామి ని గెలిపించుకున్నామని, శ్రీపాదరావు హయాంలో వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక, ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల ప్రకారం ఆయన నేతృత్వంలో పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణని గెలిపించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

## బిజెపి పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం



**ముస్తాబాద్ ఏప్రిల్ 6( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో బీజేపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్. అధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగుర వేయడం జరిగింది. ఈ సందర్భంగా అంజగౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు బిజెపి కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు . యావత్ భారతదేశం ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజలు గమనిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి. కరెడ్ల మల్లారెడ్డి. బాద ఓరగంటి కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేశారు.భారత్ మాత కీ జై, జై బీజేపీ.

## తుక్కుగూడ బహిరంగ సభకు తరలి వెళ్లిన రుద్రంగి కాంగ్రెస్ శ్రేణులు



**రుద్రంగి ఏప్రిల్ 05( జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుం జలపతి,గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు సుమారు 200 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి మండల అధ్యక్షుడు తూమ్ జలపతి లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడనికి రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలి రావడం జరిగిందన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎలాగైతే కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందో అలాగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చే ఐదు గ్యారంటీలను కూడా అమలు చేస్తుందని అన్నారు.ప్రజలు ప్రతిపక్ష బిఆరెస్, బిజెపి నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాలను నమ్మే స్థితిలో లేరని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అటు బిజెపికి బీఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గండి నారాయణ, తర్రె మనోహర్,సిరికొండ రవీందర్,ఎర్రం గంగనర్స య్య,పల్లి గంగధర్,తర్రె లింగం,ధర్నా మల్లేశం,గడ్డం శ్రీనివాస్, మడిశెట్టి అభిలాష్,అక్కినపల్లి శ్రీనివాస్,కట్కూరి దాసు,వోద్యరపు మోహన్,అట్టపెల్లి మల్లేశం,దయ్యాల శ్రీనివాస్,పడల శ్రీనివాస్,పుదారి మహిపాల్,పల్లికొండ వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### సహాయ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డిఓ వి. హనుమా నాయక్




**మంథని, (జనంసాక్షి) :** పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధి కారి, మంథని ఆర్డీవో వి. హనుమా నాయక్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి లోని జే.ఎన్. టి. యు.హెచ్, యూనివర్సిటి కళాశాల, మంథని యందు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల 2వ బ్యాచి పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్ని కల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పనిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అంద జేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దీన్, ఎ. నాగరాజు, బి.రాంచందర్, మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిడి

### పని ప్రదేశంలో కూలిలకు ఇబ్బదులు కలగకుండా చర్యలు చేపట్టాలి

### ఏపిడి అమృత్ కుమార్



**ముత్తారం( జనంసాక్షి )** ముత్తారం మండలం హరి పురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను శనివారం రోజున ఏ పి డి అమృత్ కుమార్ అకస్మిత తనిఖీ చేసారు .అనంతరం 100మంది ఉపాధి హామీ కూలీలకు ఈ నో ప్యాకెట్లను అందజే శారు.పని చేస్తున్న కూలీల వివరాలతో పాటు పని ప్రదేశంలో అధికారుల పని తిరులను దినసారి కూలి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు పండుతున్న తరుణంలో కూలీలకు ఇబ్బందులు కలకుండా ముందస్తుగా కవర్ టెంట్లతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉంచాలని అంతే కాకుండా ఎండ తీవ్రతకు కూలీలు స్ట్రో తప్పి పడుకోకుండా ఇనో పౌడర్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ కూలీలు ఉదయం 6 గంటల నుండి 11:00 గంటల వరకు పనులు పూర్తి అయ్యే విధముగా పనులను చేపట్టాలని హరిపురం కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు

## భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యం

### బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అ ధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి శుభాకా ంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ..దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ, దేశంలో 2 సీట్ల నుండి 303 సీట్లతో ఎదిగి మూడో సారి ఘన విజయం సాధించనుందని, ఎలాంటి అవి నీతి, అక్రమలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ, దేశ అభి వృద్ధి, ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ అవకాశం ఇస్తారని ఎందరో త్యాగ జనుల పోరాట ఫలితం బీజే పీ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలుఅధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## తుక్కుగూడకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనం సాక్షి) :** పార్లమెంటు ఎన్నికల నేప థ్య ంలో తెలంగాణ కాం గ్రెస్ కమి టీ శనివారం తుక్కు గూడలో పెద్ద ఎత్తున నిర్వహించతలపెట్టిన బారీ బహిరంగ సభకు ఎల్లారెడ్డిపేట మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దొమ్మాటి నర్సయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పలు వాహనాలలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో ప్రజలు ఆదరించి గెలిపించినట్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, వంగ గిరిధర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సాహేబ్, కొమిరిశెట్టి తిరు పతి, చేపూరి రాజేశం, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గూడ విజయ్ రెడ్డి, నాయకులు సూడిద రాజేందర్, కరికే శ్రీనివాస్, బానోత్ రాజు నాయక్, కుం బాల మల్లారెడ్డి, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, అనవేణి రవి, రఫీక్, కొత్తపల్లి దేవయ్య, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, మెగి నర్సయ్య, గుర్రపు రాములు పాల్గొన్నారు.

## కేటిఆర్ మీరు ఇప్పుడు ఏం మొఖం పెట్టుకుని ధర్నా చేస్తున్నారు

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనంసాక్షి) :** సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటిఆర్ మీరు ఇప్పుడు ఏం మొఖం పెట్టుకుని రైతుల పేరు చెప్పుకొని ధర్నా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం షేక్ గౌస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం10 సంవత్సరాల నుండి చేసిన పాపాల వల్లనే ఈ రోజు డ్యామ్‌లల్లో నీరు కరువు అయిందన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వక, ఒక సంచి మీద 5 కేజిల ధాన్యం కట్ చేసి, ఒక లోడ్ మీద 11 క్వింటాళ్లు కట్ చేశారని అన్నారు. నష్టపరిహారం ఎప్పుడు కూడా ఇవ్వలేదన్నారు. రుణ మాఫీ ఎప్పుడు చెయ్యాక, ఇప్పుడు రైతుల పేరు మీద మొసలి కన్నీరు కారుస్తూ ధర్నాల పేరిట డ్రామాలు చేస్తున్నారన్నారు. మీరు చేసే ధర్నాల టెంట్ కింద ఒక ఏసి తక్కువ అనిపిస్తుందన్నారు. ప్రజలు ఇంతవరకు మిమ్ముల్ని నమ్మి మోస పోయారు ఇప్పుడు మీ నిజస్వరూపం బయటపడిందన్నారు. ఇప్పుడు మిమ్ముల్ని ఎవరు నమ్మరని అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ అన్నారు.

## రైతు దీక్షను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు ధన్యావాదాలుజడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనంసాక్షి) :** తెలంగాణ భవన్ సిరిసిల్లలో జరిగిన రైతు దీక్షను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయ కులకు ఎల్లారెడ్డిపేట జడ్పి టిసి చీటి లక్ష్మణ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరిలు శని వారం ధన్యావాదలు తెలిపారు. జడ్పిటిసి కార్యా యలయ ఆవరణలో జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పిలు పుమేరకు ఆదివారం నుండి ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రతి గ్రామంలో రైతంగం పక్షాన కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన హామీల నెరవేర్చాలని, 500 బోనస్ ఇవ్వాలని, రైతుబంద్ అందిరికి ఇవ్వాలని, రెండు లక్షల రూణమాఫీ చేయాలని ఉద్యమం చేపడుతామన్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, ఎండిపోయిన పంటకు ప్రతి ఎకరానికి 25000 చెల్లించాలని రైతుల పక్షాన కొట్లాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మధు, సీనియర్ నాయ కులు పిల్లి కిషన్, అందె సుభాష్, మాజీ సర్పంచ్‌ల భూక్య శంకర్ నాయక్, అజ్మీరా మంజుల రాజు నాయక్, సీత్యా నాయక్, సుంకరి శంకర్, అనిల్, గడ్డి సురేష్, కనిమేని సాయిలు, రాజయ్య, హనుమంతు, పరశురాం, దేవయ్య, నాగరాజు, రవీందర్ పాల్గొన్నారు.

## పల్లె ప్రతిభకు దక్కిన రాష్ట్ర స్తాయి ఉగాది పురస్కారం




మంథని, (జనంసాక్షి ) : దేవ కళా బృం దం అద్వర్యంలో రాష్ట్ర స్తాయిలో కళా రంగంలో సేవ చేసిన వారికి ఇచ్చే ఉగాది పురస్కారానికి రామగిరి మండ లం బుదవారం పేట కు చెందిన మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య కు సేవారత్న అవార్డు ప్రకటించారు.ఒక వైపు వ్యవసాయం తో పాటు వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ,రాజకీయాలతో పాటు కళా రంగం లో తనదైన శైలిలో లఘు చిత్రాలలో నటిస్తూ వ్యవహరిస్తూ పోత్సహిస్తునందున ఈ అవార్డు కు ఎంపిక చేసొనట్లు అవార్డు తెలిపారు.

# రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది




**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనంసాక్షి) :** వడగళ్ల వర్షాల వల్ల రైతులకు కొంత నష్టం జరిగిన మాట వాస్తవమే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మా కాంగ్రెస్ ప్రభుత్వందేనని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున ఇస్తామని అందరికంటే ముందుగానే ప్రకటించి అధికారులను పంట పొలాలను పరిశీలించి నష్టం అంచనా వేయాలని ఆదేశించారని అన్నారు. పొలం బాట పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని తెలంగాణలో రైతులను చాలా మట్టుకు మోసం చేసింది ఎవరంటే కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన పంటలకు వర్షాలకు కొట్టుకుపోయి ఎండలకు ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇస్తామని చెప్పి వీఆర్ఏ, వీఆర్వోల చేత నష్ట పరిహారం అంచనా వేసి కాగితాలకే పరిమితం చేసి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని వారు తీవ్రంగా విమర్శించారు. మా ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అయిందపి పకృతి వైపరీత్యాల వలన రైతులు కొంతవరకు నష్టపోయిన మాట వాస్తవమేనని ముఖ్యమంత్రి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం రైతులకు ఇస్తామని ప్రకటించారని రైతులను తప్పకుండ ఆదుకుంటా మన్నారు. ఈ సమావేశంలో నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, గుండాడి రాంరెడ్డి, రఫీక్, రావుల ముత్యం రెడ్డి, వద్నాల ఆంజనేయులు, ముద్దుల శ్రీపాల్ రెడ్డి, దొమ్మాటి రాజు, సిరిపురం కిషన్, బీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెటంకల సురేష్



**మంథని, (జనంసాక్షి ) :** కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మండలంలో గత నెలరోజులు గా ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని, పెండింగ్ వేత నాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెటంకల సురేష్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పలు గ్రామలలో ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెక్కాడితేనే గాని డొక్క నిండని ఉపాధి కూలీలకు నెలలుగా కూలి డబ్బులు పెండింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రోజు రోజు పెంచుతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలతో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పిల్లలకు ఫీజులు ,హాస్పటల్ చార్జీలు, కట్టుకోలేక, పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఈ తరుణంలో మండలం లో నెలలు గా ఉపాధి కూ లీల డబ్బులు బాకాయి పెట్టడం సిగ్గుచేటని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని, జిల్లా వ్యాప్తంగా వారం రోజుల లోపల కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.పనిచేసే చోట నీడ సౌకర్యం కల్పించాలని, కూలీలకు పని ముట్లు గడ్డపారలు,తట్టలు, ఇవ్వాలని, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు ఆఫీసులోనే ఉండకుండా పని జరిగే ప్రదేశంలో తిరగాలని సౌకర్యాలు పరిశీలించాలని డిమాండ్ చేశారు. కూలీలకు కూలి డబ్బులు వారం రోజుల్లో చెల్లించని ఎడల కూలీలను ఏకం చేసి కార్యాలయం ముట్టడి చేపాడతమని హెచ్చరించారు.

## ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ ఓదెలు యాదవ్



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఉగాది పురస్కారం–2024 అవార్డు అందుకున్నారు. గోదావరిఖనికి చెందిన బిట్ బిట్ డాన్స్ అకాడమీ మరియు దేవా కళాబృందం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు– 2024 అవార్డు ఫంక్షన్ పెద్దపల్లిలోని అమర్ చంద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. డాన్స్ మాస్టర్లు దేవా,వీర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ డ్యాన్స్ అకా డమీ మరియు దేవా కళాబృందం కార్య నిర్వాహకులు తెలిపారు.

## ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కో కన్వీనర్ గా గడ్డం రాజారెడ్డి

**ఆర్మూర్, ఏప్రిల్ 6 ( జనం సాక్షి):**ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కో కన్వీనర్ గా అంకాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజారెడ్డి నియమితులైనారు.కాగా ఎన్ఆర్ఐ సెల్( బ్రెహెయిన్) నియమక పత్రం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న తెలుగు వాళ్లకు బీజేపీ చేస్తున్న అభివృద్ధి గల్ఫ్ వాసులకు చేస్తున్న తోడ్పాటును అందిస్తానని తెలిపారు.

## రామయ్య పల్లె బస్టాండ్ వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు ఆపాలి

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామయపల్లి బస్టాండ్ వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు ఆపాలని మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని డిపో మేనేజర్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు ఆదే శాలు జారీ చేశారు. రామగిరి మండలం బుధవారంపేట (రామయ్యపల్లి) గ్రామ బ స్సు స్టాప్ నుండి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తుంటారని, ఈ చుట్టూ ప్రక్కల గ్రామలైన పుట్టపాక, చల్లపల్లి, సిద్దపల్లి, వేంపాడు, నగరంపల్లి, ఇతర గ్రామాలలోని ప్రజలు ఎక్స్ప్రెస్ బస్సులు(రామయ్యపల్లి) గ్రామానికి బస్ స్టాప్ వద్ద అన్ని ఎక్స్ప్రెస్ బస్సులు ఆగే విధంగా స్టాప్ సౌకర్యం కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు మంథని డిపో మేనేజర్ నిర్ణయం తీసుకున్నారు. అన్ని ఎక్స్ప్రెస్ బస్సులు ఆపేలా నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.